# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..

సంపుటి : 3 | సంచిక : 311 | సోమవారం 30 మార్చి 2026 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri



News Portal Designing
Epaper Designing &
Web Hosting

Vn Media

+91 8099779988

vntelugudaily@gmail.com


## అవినీతి ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా?



- హౌస్ కమిటీ కాదు సీబీసీఐడీ కాదు, సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిద్దాం
- తప్పు జరిగిందని సీఎం, మంత్రి అసెంబ్లీలోనే ఒప్పుకున్నారన్న హరీశ్‌రావు
- హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై పగబట్టి సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు

హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ విసిరారు. అవినీతి ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా? అని ప్రశ్నించారు. తన బావమరిది, తమ్ముడిపై సీఎం ఆరోపణలు చేశారన్న ఆయన సీఎం తమ్ముడు, బావమరిదిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని గుర్తు చేశారు. తన బావమరిది, తమ్ముడిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధమని ప్రకటించారు. సీఎం తమ్ముడు, బావమరిదిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధమా? - మిగతా3లో



## బీజేపీ అధికారంలోకి వస్తే అనేక కష్టాలు

- చికెన్, చేపలు, గుడ్లు కూడా ప్రజలు తినలేరు: మమత
- ప్రజల ఆహారం అలవాట్లపై బీజేపీ ఆంక్షలు విధిస్తుందన్న మమతా బెనర్జీ
- బీజేపీ పాలనలో మాంసం తినే అవకాశాలను ప్రజలు కోల్పోతారని వెల్లడి
- బీజేపీ నేతలు అల్లర్లు జరిగేలా ప్రజలను రెచ్చగొడతారు

## కన్నవారికి అండగా
# కొత్త చట్టం

- 'తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత' బిల్లుకు ఆమోదం
- తెలంగాణ ఉద్యోగుల జవాబుదారీతనం, పర్యవేక్షణ బిల్లు-2026 ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి
- తల్లిదండ్రులకు అండగా నిలవాలనే ఇలాంటి చట్టం తీసుకొచ్చామని వెల్లడి
- సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారని ఆవేదన



హైదరాబాద్

రాష్ట్రంలోని వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కుటుంబ వ్యవస్థల్లో వస్తున్న మార్పుల నేపథ్యంలో పెద్దలను నిర్లక్ష్యం చేసే ఘటనలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం "తల్లిదండ్రుల సంరక్షణ - ఉద్యోగుల బాధ్యత బిల్లు"ను రూపొందించింది. ఈ బిల్లును శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లు ద్వారా ఉద్యోగులు తమ తల్లిదండ్రులను సంరక్షించకపోతే వారి వేతనం నుంచి ఒక భాగాన్ని నేరుగా తల్లిదండ్రులకు అందించే విధానం అమల్లోకి రానుంది. పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారన్న రేవంత్ రెడ్డి, పిల్లలు మాత్రం రెక్కలు వచ్చాక తల్లిదండ్రులను పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధ తల్లిదండ్రులకు అండగా నిలవాలనే ఈ చట్టం తీసుకొచ్చామని అన్నారు. మన దేశంలో బాలలు, వృద్ధులు, వికలాంగుల కోసం అనేక చట్టాలు ఉన్నాయని, - మిగతా3లో

## మాజీ కారు డ్రైవర్ కుమారుడికి
# టికెట్ ఇచ్చిన విజయ్



- తండ్రీకొడుకులు ఎమో
- మరికొద్ది రోజుల్లో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు
- ఈ క్రమంలో టీవీకే అభ్యర్థుల జాబితా రిలీజ్
- తన మాజీ కారు డ్రైవర్ కొడుకుకి టికెట్ ఇచ్చిన విజయ్



# కేరళలోనూ మార్పు తప్పదు

- కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కలిసి ప్రభుత్వ నిధులను దోచేశాయి
- కేరళ పాలక్కాడ్ జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ప్రధాని మోదీ
- పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై తక్కువ ఉండేలా కేంద్ర ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోంది
- ఈసారి రాష్ట్రంలో ఎన్‌డీఏ అధికారం చేపట్టబోతోంది
- దశాబ్దాలుగా కుంభకోణాల మధ్య ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ అధికారాన్ని మార్చుకుంటూ వచ్చాయి



## అసోం ప్రజలకు కాంగ్రెస్ '5 హామీలు'

- ఆదివాసీలకు శాశ్వత భూమి పట్టా
- రూ.25లక్షల ఆరోగ్య బీమా!
- అసోం ఎన్నికలు 2026- ప్రజలకు 5 గ్యారెంటీలు ప్రకటించిన కాంగ్రెస్
- మహిళలకు నెలవారీ నగదు బదిలీ
- సీనియర్ సిటిజన్లకు నెలకు రూ.1250 చెల్లింపు

## అసెంబ్లీ నుంచి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల
# సస్పెన్షన్



- ప్రకటించిన స్పీకర్
- బీఆర్‌ఎస్ శాసనసభ్యుల సస్పెన్షన్ కోసం తీర్మానం ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్‌బాబు
- ఆమోదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్
- బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు రెండు రోజులపాటు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్
- బెదిరించే ధోరణిలో కౌశిక్‌రెడ్డి ప్రవర్తన

హైదరాబాద్

తెలంగాణలో మైనింగ్ అక్రమాలపై హౌసింగ్ కమిటీ వేయాలంటూ శాసనసభలో ఆందోళనకు దిగిన బీఆర్‌ఎస్ సభ్యులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదించగా సభ్యుల అంగీకారంతో తీర్మానాన్ని ఆమోదించారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు రెండు రోజులపాటు అసెంబ్లీ నుంచి బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులను సస్పెండ్ చేశారు. దీంతో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని, జగదీశ్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, గంగుల కమలాకర్, మాధవరం కృష్ణారావు, లక్ష్మారెడ్డి, మహిపాల్‌రెడ్డి, మాణిక్‌రావు, పద్మారావు, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మర్రి రాజశేఖరరెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, సబితాఇంద్రారెడ్డి, - మిగతా3లో



## ఈ 19 కుంభకోణాలపై విచారణ జరిపించాలి

- సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్‌ఎస్ లేఖ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల లేఖ
- కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, కుంభకోణాలపై విచారణ జరపాలని డిమాండ్
- మంత్రి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చెయ్యాలని డిమాండ్ చేస్తూ గన్ పార్క్ వద్ద నిరసన

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్‌ఎస్ శాసనసభాపక్షం లేఖ రాసింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి కుంభకోణాలపై విచారణ జరపాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఆ లేఖలో డిమాండ్ చేశారు. అవినీతి, కుంభకోణాలపై సభా సంఘం లేదా సిట్టింగ్ జడ్జితో పాటు మరో 19 అంశాలపై విచారణ చేయించాలని పేర్కొన్నారు. విచారణ నిష్పక్షపాతంగా జరగాలంటే ఆరోపణలు - మిగతా3లో



## బీజేపీ హయాంలో దళిత, ఆదివాసీలపై వివక్ష, అకృత్యాలు తీవ్రం

- 2016 నాటి 'ఉనా కొరడా దెబ్బల ఘటన' బాధితులకు మద్దతు
- దళిత, ఆదివాసీ వర్గాల ప్రతినిధుల బృందంతో భేటీ
- ఉనా ఘటన బాధితులు నేటికీ న్యాయం కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు.

# కేరళలోనూ మార్పు తప్పదు

కేరళలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కలిసి ప్రభుత్వ నిధులను దోచేశాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవినీతి పరులు దోచుకున్న డబ్బును తిరిగి వసూల్ చేసి కేరళ అభివృద్ధికి ఖర్చుచేస్తుందని తెలిపారు. ఈసారి రాష్ట్రంలో ఎన్డీఏ అధికారం చేపట్టబోతోం దని జోస్యం చెప్పారు. కేరళ పాలక్కాడ్ జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మోదీ, కేరళ దశాబ్దాలుగా స్వార్థ రాజకీయాల మధ్య నలిగిపోతోందని వివరించారు. కమ్యూని స్టులు, కాంగ్రెస్ ఒకరిపై ఒకరు 'బీ– టీమ్' ఆరోపణలు చేసుకుంటూ, కేరళలో బీజేపీయే అసలైన పోటీదారు అని అంగీకరిస్తున్నాయని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. దశాబ్దాలుగా కుంభకోణాల మధ్య ఎల్డీఎఫ్, యుడీఎఫ్ అధికారాన్ని మార్చుకుంటూ వచ్చాయని, అయినా ఒకరిపై ఒకరు ఎన్నడూ చర్యలు తీసుకోలేదని మోదీ ఆరోపించారు. ప్రతీ రంగంలో ప్రజల కోసం ఖర్చు చేయాల్సిన డబ్బును కమ్యూనిస్టు ప్రభుత్వం దోపిడి చేసిందన్నారు. కేరళ ప్రజలు అధికార మార్పు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో భిన్నమైన వాతావరణం ఉందని, మార్పు సందేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బీజేపీ కార్యకర్తల అవిశ్రాంత కృషితో ఎన్డీయే ప్రభుత్వం కొలువుతీరుతుందని జోస్యం చెప్పారు. కేరళను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా బీజేపీ తీర్చిదిద్దుతుందని, మోదీ హామీల గ్యారెంటీలతో రాష్ట్రం ముందుకు సాగుతుందని ప్రధాని పేర్కొన్నారు.

కేరళ ప్రభుత్వం ఇప్పుడు రూ. 5 లక్షల కోట్లకు పైగా రుణభారంతో సతమతమవుతోంది. ఈ అప్పు రెండేళ్లలో మూడింతలు పెరిగింది. రాష్ట్ర ఉద్యోగులకు సమయానికి జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఎన్డీఏ అధికారంలోకి వస్తే అవినీతిపరుల నుంచి డబ్బును రికవరీ



చేసి రాష్ట్రాభివృద్ధికి ఖర్చు చేస్తాం. రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావాల్సిన నిధులు, ప్రజల కఠోర శ్రమ ఎక్కడికి పోతోందని కేరళ ప్రజలు అడుగుతున్నారు. సమాధానం ఒక్కటే. అది ఎల్డీఎఫ్ (సీఎం పినరయి విజయన్ ప్రభుత్వం) జేబుల్లోకి. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు, ఈ డబ్బు తిరిగి ప్రజల జేబుల్లోకి వెళ్లి కేరళ ప్రజల అభివృద్ధికి ఉపయోగపడుతుంది. గత 10 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ఒక్క కొత్త పారిశ్రామిక ప్రాజెక్ట్ కూడా కేరళలో ప్రారంభం కాలేదు.

"కాంగ్రెస్, వామపక్షాలు ఎక్కడ అధికారంలోకి వచ్చినా అంతా నాశనం చేస్తాయనే ట్రాక్ రికార్డ్ ఉంది. బంగాల్?, త్రిపురను కమ్యూనిస్టులు ఎలా నాశనం చేశారో దేశం మొత్తానికి తెలుసు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్? ఏం చేసిందో అందరూ చూశారు. అవే దుర్మార్గపు పథకాలతో కేరళను కూడా నాశనం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాల చెల్లింపులో జాప్యం జరుగుతోంది. ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏ, లీవ్ ఎన్క్యాష్మెంట్ల బకాయిల విషయంలో కేరళలో పెద్ద వివాదం చెలరేగింది. వీటన్నిటింపైనా వామపక్షాలపై దాడి చేస్తుంది కాంగ్రెస్. కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట కూడా పరిస్థితి దారుణంగానే ఉంది. పొరుగున ఉన్న కర్ణాటకనే చూడండి. అక్కడ కూడా చాలా అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. హిమాచల్ ప్రదేశ్ కూడా ఆర్థిక సంక్షోభంలో ఉంది. ఇదే కాంగ్రెస్ పాలన మోడల్." అని ప్రధాని మోదీ ఆరోపించారు.

"కేరళ దశాబ్దాలుగా స్వార్థ రాజకీయాల మధ్య చిక్కుకుపోయింది. మేం అధికారంలోకి వస్తే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. అనేక కుంభకోణాలకు పాల్పడుతూ రెండు కూటములు అధికారాన్ని మార్చుకుంటున్నాయి. కానీ, ఒకరిపై ఒకరు ఏనాడూ చర్యలు తీసుకోలేదు. నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ రాష్ట్రాన్ని దోచుకున్నాయి. అంతేకాకుండా జాతీయ స్థాయిలో ఈ రెండు కూటములు, పార్టీలు కలిసి పనిచేస్తాయి. రాష్ట్రంలో మాత్రం ప్రత్యర్థులుగా నటిస్తాయి." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

**'యుద్ధ ప్రభావం దేశంపై తక్కువ ఉండేలా కేంద్రం అవిశ్రాంతంగా కృషి'**

పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై తక్కువ ఉండేలా కేంద్ర ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ప్రపంచ నాయకులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉన్నానని, భారతీయుల భద్రతకు అన్ని దేశాలు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాయని ప్రధాని వివరించారు. భారతీయులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా రాయబార కార్యాలయాలు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

# అసోం ప్రజలకు కాంగ్రెస్ '5 హామీలు'

అసోం ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆదివారం 5 హామీలు ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే మహిళా సంక్షేమం, అందరికీ ఆరోగ్య సంరక్షణ, భూ హక్కులు, జుబీన్ గార్గ్ మృతి కేసులో న్యాయం అందిస్తామని హామీ ఇచ్చింది. అసోంలోని నౌబోయిచాలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ 5 హామీలను ప్రకటించారు. "కాంగ్రెస్ అధికారంలోని వస్తే మహిళలకు నెలవారీ నగదు బదిలీ చేస్తాం. అంతేకాదు, వ్యాపారం ప్రారంభించడానికి లేదా విస్తరించడానికి సిద్ధంగా ఉన్న మహిళలకు అదనంగా రూ.50వేలు సాయం అందిస్తాం. అన్ని కుటుంబాలకు రూ.25 లక్షల ఆరోగ్య బీమా ఇస్తాం. 10 లక్షల మంది ఆదివాసీలకు శాశ్వత భూమి పట్టాలు ఇస్తాం. రాష్ట్రంలోని సీనియర్? సిటిజన్లకు నెలకు రూ.1250 చొప్పున ఇస్తాం. జుబీన్ గార్గ్ మృతి కేసులో 100 రోజుల్లో న్యాయం చేస్తాం." 'మా పార్టీ మహిళలకు భేషరతుగా నగదు బదిలీ, వ్యాపారానికి ఆర్థిక సాయం చేస్తుంది. బీజేపీ సర్కార్లాగా మహిళలు మా పార్టీలో సభ్యులుగా ఉండాలని మేము అడగము' అని ఖర్గే అన్నారు.

**బీజేపీ విచ్చలవిడి అవినీతి**

అసోంలోని బీజేపీ ప్రభుత్వం విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతోందని ఖర్గే విమర్శించారు. ప్రజలను దోచుకొని, ఢిల్లీలోని తమ నాయకుల, వారి కుటుంబాల ఖజానాను నింపడానికి అసోం బీజేపీ తన డబుల్ ఇంజిన్?ను ఉపయోగిస్తోందని దుయ్యబట్టారు. 'అసోం సీఎం హిమంత



బిశ్వ శర్మ ఒక 'నకిలీ ముఖ్యమంత్రి'. ఎందుకంటే, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, గిరిజన నాయకుడు సర్బానంద సోనోవాల్?తో కలిసి పోటీ చేసింది. కానీ ఎన్నికల తర్వాత హిమంత బిశ్వ శర్మ ఆ గిరిజన నేతను తొలగించి అసోం ముఖ్యమంత్రి పీఠాన్ని చేజిక్కించుకున్నారు. శర్మ ప్రభుత్వం ప్రజలను భయపెడుతూ, భయానక వాతావరణాన్ని సృష్టిస్తోంది. రాష్ట్ర ప్రజలను విభజించడానికి ప్రయత్నిస్తోంది' అని ఖర్గే ఆరోపించారు. 'హిమంత బిశ్వ శర్మ ప్రజల్లో భయాన్ని రేకెత్తిస్తున్నారు. ఆయనతో లేని వారని ఇబ్బందుల్లోకి నెడుతున్నారు. అటువంటి రాజకీయాలకు భయపడకండి' అని ఖర్గే అన్నారు.

**100 రోజుల్లో న్యాయం!**

'జుబీన్ గార్గ్ దారుణ హత్యకు గురయ్యారు. ఆయన కేసును 100 రోజుల్లో పరిష్కరిస్తాం. నేరస్థులను ఎట్టిపరిస్థితుల్లోనూ తప్పించుకోనివ్వం' అని మల్లికార్జున ఖర్గే ప్రకటించారు.

**ఆదివాసీలకు పట్టా భూములు**

తమ ప్రభుత్వం వస్తే ప్రస్తుతం ఉన్న వార్షిక కేటాయింపుల విధానాన్ని తొలగించి, 10 లక్షల మంది ఆదివాసీలకు శాశ్వత భూపట్టాలు ఇస్తామని ఖర్గే ప్రకటించారు. దీని వల్ల ప్రజలు పరిపాలన యంత్రాంగం చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని, వారి భూహక్కులు శాశ్వతంగా భద్రంగా ఉంటాయని పేర్కొన్నారు. సామాజిక భద్రతను కల్పిస్తూ సీనియర్ సిటిజన్లకు నెలకు రూ.1,250 చొప్పున భత్యం ఇచ్చే అంశాన్ని తమ మ్యానిఫెస్టోలో చేర్చామని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే తమ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయన అసోం ఓటర్లను కోరారు.

**విజయం కోసం కాంగ్రెస్ తహతహ**

తరుణ్ గొగోయ్ మరణం తర్వాత అసోం కాంగ్రెస్లో శూన్యత ఏర్పడింది. ఆ లోటును ఈ ఎన్నికల్లో గౌరవ్ గొగోయ్ భర్తీ చేస్తారని కాంగ్రెస్ భావిస్తోంది. ఇటీవల లోక్సభలో తన గళాన్ని బలంగా వినిపించిన గౌరవ్?, రాష్ట్రంలో మళ్లీ పార్టీకి ఊపిరి పోశారు. బీజేపీలో ఉన్న అసంతృప్త నేతలను చేర్చుకో వడం, గిరిజన వర్గాలకు ఎస్టీ హోదా హామీ ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును పెంచుకోవాలని చూస్తోంది. అయితే, కాంగ్రెస్ కీలక నేతలు ఇటీవల పార్టీ మారడం ప్రధాన ప్రతిబంధకంగా మారింది. ప్రస్తుత ప్రతికూలతల మధ్య రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న గౌరవ్ గొగోయ్ అసోంలో పెద్ద నాయకుడిగా ఎదుగుతుండడం కాంగ్రెస్కు ఉపశమనం కలిగించే అంశం. మరి ఆయన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్?కు విజయం చేకూర్చిపెడతారో, లేదో చూడాలి.

# బీజేపీ అధికారంలోకి వస్తే అనేక కష్టాలు

బంగాల్లో బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజల ఆహారపు అలవాట్లపైనా ఆంక్షలను విధిస్తుందని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ పాలనలో చేపలు, మాంసం, గుడ్లు తినే అవకాశాలనూ ప్రజలు కోల్పోతారని ఆమె వ్యాఖ్యానించారు. ఆదివారం పురులియా జిల్లా మన్బజార్ పట్టణంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మమత ప్రసంగించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని ప్రజలు చేపలను తినరని, ఒకవేళ బంగాల్లోనూ ఆ పార్టీ గెలిస్తే మాంసం, గుడ్లు తినడంపై ఆంక్షలను విధిస్తుందని ఆమె హెచ్చరించారు. బీజేపీ ఏకపక్షంగా వ్యవహరిస్తుందని, దానికి ఏ మతంపైనా నమ్మకం లేదని దీదీ పేర్కొన్నారు. బీజేపీ నేతలు అల్లర్లు జరిగేలా ప్రజలను రెచ్చగొడతారని, అల్లర్లతో, ప్రజలను చంపడం ద్వారా వాళ్లు అధికారంలోకి వస్తారని టీఎంసీ అధినేత్రి ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గిరిజనులు, మహిళలు, బంగాలీలపై పెద్దసంఖ్యలో దాడులు జరిగాయన్నారు. కానీ టీఎంసీ ప్రభుత్వం ఏ ఒక్క వర్గాన్నీ ఆవిధంగా అణచివేయలేదని పేర్కొన్నారు.

నా ప్రాణాలు తీసేందుకు కుట్ర పన్నుతున్నారా ? : మమత

టీఎంసీ ప్రభుత్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా మార్చి 28న విడుదల చేసిన ఛార్జ్షీట్పై సీఎం మమత ఘాటుగా స్పందించారు. గతంలో షా చేసిన పనులకు ఆయనపై ఛార్జ్షీట్ను నమోదు చేయాలని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. 2021 అసెంబ్లీ ఎన్నికల టైంలో తన కాలికి అయిన గాయం గురించి అమిత్షా చేసిన వ్యాఖ్యలపై దీదీ తీవ్ర అభ్యంతరాన్ని వెలిబుచ్చారు. తాను సరిగ్గా ఎన్నికల టైంలోనే బ్యాండేజీని కట్టుకొని ప్రజల్లోకి వెళ్తాను అనేలా షా మాటలు ఉన్నాయని ఆమె మండిపడ్డారు. గతంలో తాను చాలాసార్లు మరణం అంచుల వరకు వెళ్లొచ్చానని, కావాలంటే డాక్టర్ల రిపోర్టులను చూసుకోవాలని కేంద్ర హోంమంత్రికి మమత సూచించారు. 2021 ఎన్నికల్లో తాను వీల్ఛైర్పై ఎన్నికల ప్రచారం చేయాల్సి వచ్చిందని, అప్పట్లో బీజేపీ వాళ్లే ఉద్దేశపూర్వకంగా తన కాలికి గాయమయ్యేలా చేశారా అని ఆమె ప్రశ్నించారు. తన ప్రాణాలను తీసేందుకు బీజేపీ వాళ్లు



కుట్ర పన్నుతున్నారా అని దీదీ అడిగారు.

**లక్ష్మీర్ భండార్ స్కీంను పక్కన పెడతారు**

బంగాల్లో బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమి గెలిస్తే మహిళల కోసం తాము తీసుకొచ్చిన లక్ష్మీర్ భండార్ పథకాన్ని పక్కన పెడుతుందని మమత పేర్కొన్నారు. సరిగ్గా ఈ ఎన్నికలకు ముందు, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పేరుతో 1.2 కోట్ల మంది పేర్లను ఓటరు జాబితాల నుంచి బీజేపీ తొలగించిందని ఆమె ఆరోపించారు.

అసోంలోకి విదేశీయుల చొరబాటును ఆపితే సరిపోదని, రాష్ట్రంలోని వలసదారులను గుర్తించి స్వదేశాలకు పంపించాలని కేంద్ర హోం మంత్రి అమిత్షా అన్నారు. గత పదేళ్లుగా అసోంలోకి విదేశీయుల చొరబాట్లను ఆపేందుకు బీజేపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలను చేపట్టిందని ఆయన తెలిపారు. అసోంలోని సోనిత్పూర్ జిల్లా ధేకియాజులీ అసెంబ్లీ స్థానంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్షా ప్రసంగించారు. విదేశీ చొరబాటుదారులను రక్షించేందుకే కొన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యతిరేకిస్తున్నారని ఆయన విమర్శించారు. అసోం రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ గౌరవ్ గొగోయ్ కూడా చొరబాటుదారులను కాపాడాలని అనుకుంటున్నారని పేర్కొన్నారు. ఈవిషయంలో వైఖరి ఏమిటో రాష్ట్ర ప్రజలకు స్పష్టం చేయాలని గౌరవ్ గొగోయ్ను కోరారు. కాంగ్రెస్ హయాంలో దేశ భద్రతను సీరియస్గా తీసుకోలేదని, మనదేశంలోని ప్రజలను చంపేలా పాకిస్థాన్ ఉగ్రవాదులను ప్రోత్సహించిందని అమిత్షా ఆరోపించారు. మళ్లీ హిమంత బిస్వ శర్మను సీఎంగా చేసేందుకు బీజేపీకే ఓటు వేయాలని రాష్ట్ర ప్రజలను కోరారు.

**అసోంలో బీజేపీకి హ్యాట్రిక్ ఖాయం : బీజేపీ చీఫ్**

అసోంలో బీజేపీ హ్యాట్రిక్ కొడుతుందని, వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని బీజేపీ చీఫ్ నితిన్ నబిన్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివారం అసోంలోని తీన్ సుకియా జిల్లా మార్ఘెరిటీ పట్టణంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన ప్రసంగించారు. గతంలో అసోంను పాలించిన కాంగ్రెస్ పార్టీ ఓటుబ్యాంకు రాజకీయాలకు పాల్పడిందని నితిన్ నబిన్ మండిపడ్డారు. రాష్ట్రంలో మూడోసారి బీజేపీ గెలవడం, మళ్లీ హిమంత బిస్వ శర్మ సీఎం కావడం ఖాయమన్నారు. అసోంలో బీజేపీ అధికారంలోకి రాకముందు కేవలం హింస, నిరసనల గురించే చర్చ జరిగేదని ఆయన పేర్కొన్నారు. 2016లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి యావత్ దేశం అసోం గురించి మాట్లాడుకోవడం మొదలైందన్నారు.

## బీజేపీ హయాంలో దళిత, ఆదివాసీలపై వివక్ష, అకృత్యాలు తీవ్రం

గుజరాత్లోని బీజేపీ ప్రభుత్వ హయాంలో దళిత, ఆదివాసీ వర్గాలపై ద్వేషం, వివక్ష, అకృత్యాలు తీవ్రమయ్యాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. 2016 నాటి 'ఉనా కొరడా దెబ్బల ఘటన' బాధితులకు మద్దతు తెలుపుతూ ఈ మేరకు వ్యాఖ్యానించారు. వారికి న్యాయం జరిగేంత వరకు వారి గళాన్ని



వినిపిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. గుజరాత్కు చెందిన ఉనా ఘటన బాధితులతో సహా దళిత, ఆదివాసీ వర్గాల ప్రతినిధుల బృందంతో ఇటీవల జరిపిన భేటీకి సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. "గుజరాత్లోని బీజేపీ ప్రభుత్వ హయాంలో దళిత, ఆదివాసీ వర్గాల పట్ల ద్వేషం, వివక్ష, అకృత్యాలు తీవ్రమయ్యాయి. ఉనా ఘటన బాధితులు నేటికీ న్యాయం కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. ఇది కేవలం కొన్ని అక్కడక్కడా జరిగే ఘటనలకు సంబంధించిన విషయం కాదు. బలహీన వర్గాల గళాలను అణచివేస్తూ, నేరస్తులు మాత్రం శిక్ష నుంచి తప్పించుకునే ఒక వ్యవస్థ వైఫల్యాన్ని ఇది సూచిస్తుంది. గతంలో నేను ఈ కుటుంబాలకు అండగా నిలిచాను. ఇప్పుడు కూడా వారికి అండగా నిలుస్తున్నాను. న్యాయం జరిగేంత వరకు వారి గళాన్ని వినిపిస్తూనే ఉంటాను. ఉనా బాధితులు నేటికీ న్యాయస్థానాల తలుపులను తడుతూనే ఉన్నారు. గత పదేళ్లుగా బాధితులు న్యాయం కోసం ఇంటింటికీ తిరుగుతూనే ఉన్నారు. బీజేపీ పాలిత గుజరాత్లో దళితులు, ఆదివాసీలకు అవమానాలు, హింస, హత్యలు సాధారణంగా మారాయి. మోదీకి సంబంధించిన ఈ రాజ్యాంగ విరుద్ధమైన, అన్యాయపూరితమైన నమూనానే ఇప్పుడు దేశం మొత్తం మీద అమలు చేస్తున్నారు."

**'మరింత ఆందోళనకరంగా బాధితుల జీవితాలు'**

"సుమారు 10 ఏళ్ల క్రితం ఉనా ఘటన దేశం మొత్తాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. దళిత యువకులను బహిరంగంగా దుస్తులు లేకుండా చేసి దారుణంగా కొట్టారు. ఆ సమయంలో నేను వారి కుటుంబాలకు అండగా నిలిచాను. అయితే, ఒక దశాబ్దం గడిచినా వారికి ఇంకా న్యాయం జరగకపోవడం అత్యంత దురదృష్టకరం. వారి గాయాలు ఇంకా మానలేదు. పైగా పరిస్థితి మరింత దిగజారింది. ఆ ప్రతినిధుల బృందం చెప్పే విషయాలను వింటున్నప్పుడు పరిస్థితి మెరుగుపడకపోగా, మరింత ఆందోళనకరంగా మారిందని స్పష్టమైంది." అని రాహుల్ గాంధీ అన్నారు.

**హింస, హత్యలతో భయపెడుతున్నారు : రాహుల్ గాంధీ**

"ఒక వ్యక్తిని ఎంత దారుణంగా కొట్టారంటే అతని శరీరంలో ఏకంగా 19 చోట్ల ఎముకలు విరిగిపోయాయి. మరొక వ్యక్తి సోదరుడిని కేవలం ఒక చిన్న అనుమానం లేదా కక్షతో సజీవ దహనం చేశారు. ఈ ఘటనలు కేవలం అక్కడక్కడా జరిగే నేరాలు మాత్రమే కాదు. భయం, అన్యాయంతో నిండిన దారుణ వాస్తవాన్ని ఇవి ప్రతిబింబిస్తాయి. అన్నింటికంటే అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే తమ హక్కులను డిమాండ్ చేస్తూ గళం విప్పేవారిని పద్ధతి ప్రకారం అణచివేస్తున్నారు. కొన్నిసార్లు బెదిరింపుల ద్వారా, మరికొన్నిసార్లు హింస, తరచుగా హత్యల ద్వారా భయపెడు తున్నారు." అని రాహుల్ గాంధీ అన్నారు. గిర్–సోమనాథ్ జిల్లాలోని ఉనా పట్టణానికి సమీపంలో ఉన్న మోటా సమధియాలా గ్రామంలో 2016 జూలై 11న ఘటన జరిగింది. మరో గ్రామంలో మరణించిన ఒక ఆవు కళేబరం నుంచి చర్మాన్ని తొలగిస్తుండగా నలుగురు దళిత యువకులపై దాడి జరిగింది. ఆ యువకులను కొరడాలతో కొట్టారు నిందితులు. ఆ తర్వాత పోలీసులు కూడా వారిని అక్రమంగా లాకప్లో బంధించి, దారుణంగా కొట్టారు.

## మాజీ కారు డ్రైవర్ కుమారుడికి టికెట్ ఇచ్చినవిజయ్

త్వరలో జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులను ఆదివారం ప్రకటించారు తమిళగ వెట్రి కజగం(టీవీకే) పార్టీ అధినేత విజయ్. ఈ క్రమంలో తన మాజీ కారు డ్రైవర్, ప్రస్తుతం పీఏ రాజేంద్రన్ కుమారుడు శబరినాథన్కు టికెట్ ఇచ్చారు. దీంతో రాజేంద్రన్, అతని కుమారుడు శబరినాథన్ వేదికపైనే కన్నీళ్లు



పెట్టుకోగా, విజయ్ వారిని సముదాయించారు. ఆ సమయంలో విజయ్ కూడా కాస్త ఎమోషనల్ అయ్యారు. కాగా, శబరినాథన్కు విజయ్ విరుగంబాక్కం టికెట్ను కేటాయించారు.

**విజయ్ పాదాలను నమస్కరించిన శబరినాథన్**

విజయ్ వ్యక్తిగత సహాయకుడి (పీఏ)గా నియమితులవడానికి ముందు రాజేంద్రన్ చాలా కాలం పాటు ఆయన డ్రైవర్గా పనిచేశారు. అయితే విరుగంబాక్కం నుంచి టీవీకే అభ్యర్థిగా రాజేంద్రన్ కుమారుడు శబరినాథన్ పోటీ చేస్తారని ప్రకటించారు. దీంతో రాజేంద్రన్, ఆయన కుమారుడు శబరినాథన్ ఎమోషనల్ అయ్యారు. తండ్రీకొడుకు లిద్దరూ కన్నీళ్లు పెట్టుకున్నారు. భావోద్వేగంతో శబరినాథన్ విజయ్ పాదాలకు నమస్కరించి, ఆయన్ను కౌగిలించుకున్నారు. ఆ తర్వాత వెక్కి వెక్కి ఏడవడం మొదలుపెట్టారు. ఆ సమయంలో విజయ్ కూడా కాస్త భావోద్వేగానికి గురయ్యారు.

**టీవీకే అభ్యర్థుల లిస్ట్ రిలీజ్**

తమిళనాడులో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో టీవీకే అభ్యర్థుల జాబితాను పార్టీ అధ్యక్షుడు విజయ్ రిలీజ్ చేశారు. తాను రెండు చోట్ల పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ నుంచి బరిలోకి దిగుతున్నట్లు వెల్లడించారు. అయితే ఈ రెండు స్థానాలనే విజయ్ ఎంచుకోవడానికి పలు కారణాలున్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**డీఎంకే కంచుకోటల్లో విజయ్ పోటీ**

విజయ్ పోటీ చేస్తున్న పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ ఈ రెండు నియోజకవర్గాల్లో 2021లో జరిగిన ఎన్నికల్లో డీఎంకే అభ్యర్థులు గెలిచారు. పెరంబూర్ నుంచి ఆర్డీ శేఖర్, తిరుచ్చి ఈస్ట్ నుంచి ఇనిగో ఎస్. ఇరుదయరాజ్ ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా ఉన్నారు. కాగా తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గం తిరుచిరాపల్లి జిల్లాలో ఉంది. ఇది దక్షిణ తమిళనాడులోని ఒక కీలకమైన శాసనసభ స్థానం. ఇక్కడ గణనీయమైన సంఖ్యలో మైనారిటీ ఓటర్లు ఉన్నారు. అలాగే పట్టణ ఓటర్లు అధికంగా ఉన్నారు. తిరుచ్చి ఈస్ట్లో వెల్లాలర్ వర్గానికి చెందిన క్రైస్తవ ఓటర్లు భారీ సంఖ్యలో ఉన్నారు. దీంతో ఈ నియోజకవర్గం ఒక ముఖ్యమైన పట్టణ ఓటర్ల కేంద్రంగా మారింది. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ డీఎంకే అభ్యర్థి ఇరుదయరాజ్, ఏఐఏడీఎంకే అభ్యర్థి రాజశేఖరన్, ఎన్టీకే క్యాండిడేట్ కృష్ణస్వామితో తలపడనున్నారు.

**ఒక స్థానంలోనైనా గెలవాలని ప్లాన్!**

విజయ్ పోటీ చేస్తున్న రెండో స్థానం పెరంబూర్. ఈ నియోజకవర్గం చెన్నై నార్త్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. గతంలో ఈ సెగ్మెంట్లో డీఎంకే, అన్నాడీఎంకే గెలిచాయి. కానీ 2019 ఉప ఎన్నికల నుంచి పెరంబూర్ డీఎంకేకు కంచుకోటగా మారింది. తన తొలి ఎన్నికల పోరులో కనీసం ఒక్క స్థానంలోనైనా గెలిచే అవకాశాలను పెంచుకునే ఉద్దేశంతోనే విజయ్ బహుశా రెండు స్థానాల నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్తో సహా ఇతర నాయకులు చెన్నైలోని వివిధ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్నారు. వీటిలో చాలా వరకు డీఎంకే అత్యంత బలంగా ఉన్న స్థానాలే కావడం విశేషం. తమిళనాడులో మొత్తం 234 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అక్కడ ఏప్రిల్ 23న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీ పదవీకాలం మే 10తో ముగుస్తుంది. కాగా, ఇప్పటికే తమిళనాడులోని ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. డీఎంకే అధినేత స్టాలిన్, అన్నాడీఎంకే ముఖ్య నాయకుడు ఎడప్పాడి పళనిస్వామి, టీవీకే చీఫ్ విజయ్ తదితరులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. త్వరలో కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు కూడా క్యాంపెయిన్లో పాల్గొననున్నారు.

# అవినీతి ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా?

-మొదటిపేజీ తరువాయి

అని అడిగారు.
హౌస్ కమిటీ కాదు, సీబీసీఐడీ కాదు, నేరుగా సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిద్దామని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ అన్నారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు తాను సిద్ధమని, సీఎం సిద్ధమా? అని సూటిగా ప్రశ్నించారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటిని కాపాడేందుకు వంద అబద్ధాలు ఆడి సీఎం రేవంత్ రెడ్డి దొరికిపోయారని పేర్కొన్నారు. ఏ పని కోసం తానెప్పుడూ పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఫోన్ చేయలేదని స్పష్టం చేశారు. పొంగులేటి కంపెనీ అవినీతికి పాల్పడిందని అందరికీ అర్థమైందని చెప్పారు. తప్పు జరిగిందని సీఎం, మైనింగ్ శాఖ మంత్రి అసెంబ్లీలోనే ఒప్పుకున్నారని తెలిపారు.

### ప్రశ్నిస్తున్నందుకే మాపై కక్షగట్టారు

హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై పగబట్టి సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వ అవినీతిపై ప్రశ్నిస్తున్నందుకే కక్ష గట్టారని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఎథిక్స్ కమిటీ రిఫర్ చేయాల్సి వస్తే రేవంత్‌రెడ్డిని రిఫర్ చేయాలని ఘాటుగా విమర్శించారు.

మంత్రి అవినీతిపై సీఐడీ విచారణ చేయగలదా? హరీశ్‌రావు అనుమానం వ్యక్తం చేశారు. సీఎం, పొంగులేటి మధ్య లావాదేవీలు ఉంటాయని, భూముల్లో చెరిసగం పంచుకుంటారని ఆరోపణలు చేశారు. సభాసంఘం వేస్తే అన్నీ బయటకు వస్తాయని భయపడుతున్నారని, కోటి



ఎకరాలు నిషేధిత జాబితాలో చేర్చి బేరం కుదిరితే తొలగిస్తున్నారని మండిపడ్డారు.

### చర్యలు తీసుకోవడం లేదు

రాఘవ కన్?స్ట్రక్షన్స్?పై చర్యలు తీసుకోవాలని మైనింగ్ డిపార్ట్?మెంట్ పీసీబీకి లేఖ రాస్తే ఎనిమిది నెలలుగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అని హరీశ్?రావు ప్రశ్నించారు. నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే పొంగులేటిని వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్? చేశారు. మంత్రి మీద చర్య తీసుకోలేక కాలుష్య నియంత్రణ మండలి మౌనం వహించిందని అన్నారు. ఒక్క తప్పు కప్పిపుచ్చడానికి వంద అబద్ధాలు చెప్పారని విమర్శించారు. నైతిక విలువల కమిటీకి సిఫారసు చేయాలంటే ముందు అనాగరిక భాషలో మాట్లాడిన రేవంత్ రెడ్డి పేరును సిఫారసు చేయాలన్నారు. అనర్హతా వేటు వేయాల్సి వస్తే మొదట రేవంత్ రెడ్డిపై వేటు వేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఎస్డీఎఫ్ కోసం దేశంలోనే మొట్టమొదట చట్టం తెచ్చిందే బీఆర్ఎస్ అని తెలిపారు. దేశంలో ఎవరూ ఆలోచించని దళితబంధు పథకం తెచ్చింది కేసీఆరేనని హరీశ్?రావు గుర్తు చేశారు. దళితులపై రేవంత్ రెడ్డి ప్రేమ మాటల్లో బీఆర్ఎస్ ప్రేమ చేతల్లో లేదన్నారు. దళితులపై రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తూ కపట ప్రేమ చూపుతున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్?లో ఒక్కటి కూడా అమలు చేయకుండా మోసం చేశారన్నారు.

పరిశ్రమల శాఖలోనే మైనింగ్ కూడా ఉంటుందని మంత్రులకు కూడా తెలియడం లేదని ఎద్దేవా చేశారు. అవినీతి జరిగిందని సీఎం, మంత్రి అంటే డిప్యూటీ సీఎం మాత్రం వాస్తవమో కాదో అంటున్నారని అన్నారు. కేటీఆర్, హరీశ్ రావు లేఖ రాస్తే విచారణ రాసేందుకు సిద్ధమని సీఎం అన్నారని, 19 కుంభకోణాలపై విచారణ చేయాలని సీఎంకు లేఖ రాసినట్లు తెలిపారు.

"అవినీతి ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా?. నా బావమరిది, తమ్ముడిపై సీఎం ఆరోపణలు చేశారు. సీఎం తమ్ముడు, బావమరిదిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. నా బావమరిది, తమ్ముడిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధం. సీఎం తమ్ముడు, బావమరిదిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధమా?. హౌస్ కమిటీ కాదు. సీబీసీఐడీ కాదు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిద్దాం. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు నేను సిద్ధం. సీఎం సిద్ధమా?"– హరీశ్‌రావు, మాజీ మంత్రి

# అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్

-మొదటిపేజీ తరువాయి

సునీతాలక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేశ్, విజయుడు, కె.పి.వివేకానంద్, అనిల్‌జాదవ్, కోవ లక్ష్మిలపై సస్పెన్షన్ వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అదే విధంగా సీనియర్ శాసనసభ్యుడు, మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిని బెదిరించే ధోరణిలో అసభ్యంగా సైగలు చేశారంటూ హుజూరాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డిపైనా చర్యలకు తీర్మానించారు. కౌశిక్‌రెడ్డి వ్యవహారాన్ని విచారణ చేయాలని నైతిక కమిటీకి సిఫారసు చేశారు.

### ఆయన ప్రవర్తనను కేటీఆర్, హరీశ్ సమర్థిస్తారా?

ప్రజాజీవితంలో నుంచి వచ్చిన కడియం శ్రీహరి కేసీఆర్‌కు సరిసమానమైన ప్రజాప్రతినిధి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కడియం శ్రీహరి నిజాయితీ, నిబద్ధతను ఈ దేశంలోనే ఎవరూ ప్రశ్నించలేరని తెలిపారు. ఆయన పట్ల కౌశిక్‌రెడ్డి ప్రవర్తనను కేటీఆర్, హరీశ్‌రావు సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. ఈ విధానాన్ని ఇక్కడే నిలువరించాలని అభిప్రాయపడ్డారు. కౌశిక్‌రెడ్డి ప్రవర్తనను ఇప్పుడు సభ క్షమిస్తే భవిష్యత్‌లో సభలో కత్తిపోట్లు, కుస్తీలపోటీ జరగాల్సిన పరిస్థితి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యులు చర్చలో పాల్గొని సహకరిస్తే వారిని సభలో కొనసాగించండి లేదంటే, సభ వ్యవహారాలు నిర్వహించుకునేందుకు వీలుగా వారిని సభ నుంచి రెండురోజులు సస్పెండ్ చేయండి అని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పాలనలో దొరలకే పాలన పగ్గాలు కట్టబెట్టారన్న సీఎం రేవంత్ రెడ్డి బీఆర్?ఎస్? పార్టీ ఎమ్మెల్యేలు దళిత వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని మండిపడ్డారు. దళితుడు ఆర్థిక మంత్రి, ఉపముఖ్యమంత్రిగా ఉండవద్దని వారి ఆలోచన ఉందన్న ఆయన రాజ్యాలు ఏలడం వారి హక్కు అంట చేపలు, గొర్రెలు పెంచడం మా హక్కు అనే విధంగా వారు ప్రవర్తిస్తున్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపులపై నినాదాలు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.

### ఆధారాలుంటే సీబీసీఐడీకి ఇవ్వండి

వివక్షతో కులాన్ని అవమానిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీలో గెలిచిన వారిని బీఆర్?ఎస్



మంత్రులను చేసిందని గుర్తుచేశారు. పార్టీ ఫిరాయించినవారు, ఇవాళ నినాదాలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తీసుకుని మంత్రులను చేశారన్నారు. పార్టీ ఫిరాయించిన వారే మంత్రి సీతక్కను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. దుష్టసంప్రదాయానికి పునాది వేసిందే బీఆర్ఎస్? పార్టీ అని జాతిపితలమని వారికి వారే సర్టిఫికెట్లు ఇచ్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డైనా, తన కుటుంబసభ్యులైన అక్రమాలకు పాల్పడినట్లు ఆధారాలు ఉంటే సీబీసీఐడీ ముందుపెట్టండని సవాల్? విసిరారు.

### ఏ పార్టీ వారో చెప్పాలని అడిగారు

కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పొంగులేటి అంశంపై సభాసంఘం వేయాలని తాము డిమాండ్ చేస్తే ఆ అంశాన్ని వదిలేసి సీఎం కులాల ప్రస్తావన తీసుకువచ్చారని తెలిపారు. కడియం, దానం ఏ పార్టీ సభ్యులని వారికి మాట్లాడే అవకాశం ఇచ్చారని ప్రశ్నించారు. వారు ఏ పార్టీ వాళ్లో చెప్పాలని మాత్రమే కౌశిక్‌రెడ్డి అడిగారని అన్నారు. ఈ ప్రభుత్వంలో అసెంబ్లీలో ఏ కమిటీలు లేవని పేర్కొన్నారు.

"ప్రజాజీవితంలో నుంచి వచ్చిన కడియం శ్రీహరి కేసీఆర్‌కు సరిసమానమైన ప్రజాప్రతినిధి. ఆయన పట్ల కౌశిక్‌రెడ్డి ప్రవర్తనను కేటీఆర్, హరీశ్‌రావు సమర్థిస్తారా? కౌశిక్‌రెడ్డి ప్రవర్తనను ఇప్పుడు సభ క్షమిస్తే భవిష్యత్‌లో సభలో కత్తిపోట్లు, కుస్తీలపోటీ జరగాల్సిన పరిస్థితి వస్తుంది" – రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

# ఈ 19 కుంభకోణాలపై విచారణ జరిపించాలి

-మొదటిపేజీ తరువాయి

ఎదుర్కొంటున్న మంత్రులతో సహా ఇతర ఎమ్మెల్యేలు పదవులకు రాజీనామా చేయాలని బీఆర్ఎస్ శాసనసభాపక్షం సభ్యులు డిమాండ్ చేశారు. అవినీతి, కుంభకోణాలపై లేఖ రాస్తే విచారణ జరుపుతామని శాసనసభలో స్వయంగా సీఎం ప్రకటించారని, కాంగ్రెస్ పాలనలో జరిగిన కుంభకోణాల వివరాలు అందిస్తున్నామని ఆ లేఖతో పేర్కొన్నారు. మాటపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఈ కుంభకోణాలపై వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, ఇందులో ప్రమేయం ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజాధనాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

**బీఆర్ఎస్ విచారణ కోరుతున్న 19 అంశాలు ఇవే :**

సివిల్ సప్లై స్కామ్
అమృత్ టెండర్ల స్కామ్
కేఎల్ఎస్ఆర్ స్కామ్
నైనీ కోల్ బ్లాక్ -- సింగరేణి స్కామ్
సింగరేణి ఓబీ స్కామ్
సోలార్ పవర్ స్కామ్
ఎన్టీపీసీ థర్మల్ పవర్ స్కామ్
హెచ్‌సీయూ భూముల స్కామ్
లగచర్ల ల్యాండ్ స్కామ్
కోటి ఎకరాల భూమి నిషేధిత జాబితా స్కామ్
ఎక్సైజ్ మైక్రో బ్రూవరీ స్కామ్
హామ్ రోడ్స్ స్కామ్
టీడీఆర్ స్కామ్
యంగ్ ఇండియా స్కూల్స్ స్కామ్
ఫోర్త్ సిటీ స్కామ్
హిల్ టీపీ స్కామ్
అక్రమ మైనింగ్ స్కామ్
డెక్కన్ సిమెంట్స్ స్కామ్
మంచి రేవుల దేవాదాయ భూముల కుంభకోణం

### సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి




అంతకుముందు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ వ్యవహారంపై సభా సంఘం వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అక్రమ మైనింగ్ చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చెయ్యాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. ఆ పార్టీ నేతలు హరీశ్?రావు, కేటీఆర్ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. శాసనసభ సమావేశాలకు వెళ్తూ ప్లకార్డులు ప్రదర్శించి ఆందోళనకు దిగారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమాలపై ఆధారాలతో సహా బయట పెట్టామని, అవినీతి మంత్రిపై హౌస్ కమిటీ వెయ్యాలని, అవసరమైతే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడిన ఇతర సంస్థలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై ఎందుకు అలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తప్పుచేయకపోతే భయమెందుకని నిలదీశారు. ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూసి, దిగి రాకపోతే గవర్నర్?ను కలిసి చర్యలు తీసుకోవాలని అడుగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కుటుంబాన్ని ఎందుకు కాపాడాలని ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు. మెట్రో భూముల అంశంపై ప్రభుత్వ చర్యలను కేటీఆర్ తప్పుబట్టారు. కాంగ్రెస్ అడ్డగోలు పాలనపై బీజేపీ మద్దతు ఇస్తున్నట్లు ఉందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై పోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## కన్నవారికి అండగా కొత్త చట్టం

-మొదటిపేజీ తరువాయి

జువైనల్ చట్టం, విద్యాహక్కు చట్టం, పోక్సో చట్టం ఇలా ఎన్నో చట్టాలు తెచ్చామని, వృద్ధుల కోసం కేంద్రం 2007లో ఒక చట్టం తెచ్చిందని గుర్తు చేశారు. కేంద్ర చట్టం ప్రకారం తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించకుండా ఇవ్వాలని ఉందని, కేంద్ర చట్టం ప్రకారం రూ.10 వేలకు మించి ఇచ్చే అవకాశం లేదని తెలిపారు.

### ఈ బిల్లుకు అందరూ మద్దతు ఇవ్వాలి

సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారని, ఆత్మీయతకు సంబంధించిన అంశంపై చట్టం తీసుకురావటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అత్తింటికి వెళ్లిన ఆడపిల్లలు తల్లిదండ్రుల బాగోగులు చూడలేని పరిస్థితులు ఉన్నాయని, తాము తెచ్చిన చట్టం ప్రభుత్వ ఉద్యోగులకే కాదని, ప్రజా ప్రతినిధులకు కూడా వర్తిస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వ్యక్తిని సామాజికంగా బహిష్కరించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులను చూసుకోలేనోడు – సమాజంలో బతకడానికి వీల్లేదని అన్నారు. సామాజిక బాధ్యతగా ఈ చట్టాన్ని తీసుకువచ్చామని, అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. సీఎం ప్రసంగం అనంతరం తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది.

"పిల్లలు మాత్రం రెక్కలు వచ్చాక తల్లిదండ్రులను పట్టించుకోవట్లేదు వృద్ధ తల్లిదండ్రులకు అండగా నిలవాలనే చట్టం తీసుకొచ్చాం. మనదేశంలో బాలలు, వృద్ధులు, వికలాంగుల కోసం అనేక చట్టాలు ఉన్నాయి. జువైనల్ చట్టం, విద్యాహక్కు చట్టం, పోక్సో చట్టం ఇలా ఎన్నో చట్టాలు తెచ్చాం. వృద్ధుల కోసం కేంద్రం 2007లో ఒక చట్టం తెచ్చింది. కేంద్ర చట్టం ప్రకారం తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించకుండా ఇవ్వాలని ఉంది. కేంద్ర చట్టం ప్రకారం రూ.10 వేలకు మించి ఇచ్చే అవకాశం లేదు. మేం తెచ్చిన చట్టం ప్రభుత్వ ఉద్యోగులకే కాదు. ప్రజా ప్రతినిధులకు కూడా వర్తిస్తుంది. తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వ్యక్తిని సామాజికంగా బహిష్కరించాలి. తల్లిదండ్రులను చూసుకోలేనోడు సమాజంలో బతకడానికి వీల్లేదు. సామాజిక బాధ్యతగా ఈ చట్టాన్ని తీసుకువచ్చాం, అందరూ మద్దతు ఇవ్వాలి"

### ఉద్యోగుల వేతనంలో నెలకు 15 శాతం

ఈ బిల్లు ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వరంగ సంస్థల సిబ్బంది, అలాగే ప్రైవేట్ సంస్థల్లో పని చేసే ఉద్యోగులు ఇందులోకి వస్తారు. తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల వేతనంలో నెలకు 15 శాతం లేదా గరిష్ఠంగా రూ.10,000 వరకు ఈ రెండింటిలో ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని తల్లిదండ్రుల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. ఇది నేరుగా అధికారుల ఆదేశాల మేరకు అమలు అవుతుంది. ఇది కేవలం శిక్షాత్మక చర్య కాకుండా బాధ్యతను గుర్తు చేసే ఒక సామాజిక చర్యగా ప్రభుత్వం భావిస్తోంది.

## కిషన్‌రెడ్డికి చెప్పిన తర్వాత మాకు సలహాలు ఇవ్వండి

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం నడిచింది. బీజేపీ చేసిన విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభలో సూచనలు ఇచ్చి పారిపోవడం బీజేపీ సభ్యులకు అలవాటుగా మారిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై 48 గంటల్లోగా విచారణ చేస్తారని సీబీఐకి అప్పగిస్తే ఇంకా చర్యలు లేవన్నారు. ఇన్నినెలలవుతున్నా విచారణ ఇంకా ముందుకుపోలేదన్నారు. వెంకటరమణా రెడ్డి సలహాలు ఇచ్చే ముందు కేంద్రం చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. పారదర్శకత కోసమే తాము ఈ కేసును సీబీఐకి అప్పగించామని ఆయన చెప్పారు.

### కిషన్?రెడ్డికి చెప్పే ధైర్యం వెంకటరమణారెడ్డికి లేదా

ఇక్కడ చర్యలు తీసుకునేట్లు చూసిన తర్వాతనే వెంకట రమణారెడ్డి సలహా ఇవ్వాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పారదర్శకత కోసమే తాము కేసును సీబీఐకి అప్పగించామన్నారు. కేంద్రం చర్యలు తీసుకునేలా వెంకటరమణారెడ్డి సభలో సలహా ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని చేసిన భూ దోపిడీ అక్రమాలపై హౌస్ కమిటీ వేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. హరీశ్‌రావు బంధువులు ఓ కంపెనీని బెదిరించి భూములను లాక్కున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కిషన్‌రెడ్డికి చెప్పి కాళేశ్వరం అక్రమాలపై విచారణ జరిపించలేరా అని ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి చెప్పే ధైర్యం వెంకటరమణారెడ్డికి లేదా అని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.

### పారిపోయే గుణం బీజేపీ సభ్యులకు లేదు

సీఎం వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి స్పందించారు. సభలో సూచన ఇచ్చిపారిపోయే గుణం బీజేపీ సభ్యులకు లేదని స్పష్టం చేశారు. 12 ఏళ్ల మైనింగ్ అక్రమాలపై హౌస్ కమిటీ వేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం హౌస్‌కమిటీ వేస్తారని భావిస్తున్నానని వెంకటరమణారెడ్డి తెలిపారు. కమిటీ వేయకపోవడం వల్లే బీఆర్?ఎస్ సభ్యులు ఆందోళన చేస్తున్నారన్నారు. దానివల్ల సభ ఇలాగే జరుగుతుందని మీరు(అధికార పార్టీ) బిల్లులు పాస్ చేసుకుంటారని వివరించారు.

### సభలో బీఆర్ఎస్ ఆందోళన

సమావేశాలకు హాజరైన బీఆర్ఎస్ సభ్యులు రాఘవ కన్‌స్ట్రక్షన్ వ్యవహారంపై సభా సంఘం వేయాలని నినాదాలు చేశారు. రాఘవ కన్‌స్ట్రక్షన్ వ్యవహారంపై మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి డిమాండ్ చేస్తున్నారు. పోడియం వైపు వెళ్లేందుకు హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల యత్నంచగా మార్షల్స్ అడ్డుకున్నారు.

"రాఘవ కన్‌స్ట్రక్షన్ విషయంలో 2025 లో వాస్తవ పరిస్థితులు తెలుసుకుని మైనింగ్ శాఖ పన్నులు రాబట్టుకుంది. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకున్నాం. ఇంత పారదర్శకంగా మేం తీసుకున్న చర్యలను అభినందిస్తే మా అధికారులు మరింత ఉత్సాహంగా పనిచేసేవారు. మా ప్రభుత్వం ఇచ్చిన నోటీసును తీసుకొచ్చి వాళ్లేదో కనిపెట్టినట్లు మాట్లాడుతున్నారు. దానిపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తున్నారు. వాళ్ల ప్రభుత్వంలో మూడు హౌస్ కమిటీలు వేసి బ్లాక్ మెయిల్ చేసి ఆస్తులు గుంజుకున్నారు. వారిలా హౌస్ కమిటీ వేసి రాజకీయ లబ్ది పొందాలని మేం చూడలేదు. అందుకే పదేళ్లనుంచి ఇప్పటి వరకు జరిగిన ఖనిజ సంపద దోపిడీ, అక్రమ మైనింగ్ పై సీబీసీఐడీ విచారణకు ఆదేశించాం

## 31నే గణపతి లొంగుబాటు

**వరంగల్ :** మావోయిస్టు అగ్రనేత గణపతి త్వరలో లొంగిపోనున్నట్లు గత కొంత కాలంగా ప్రచారం జరుగుతుంది. ఆయన అనారోగ్యంతో బాధపడుతూ నేపాల్ లో ఉన్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం. అయితే ఇటీవల కాలంలో ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన తర్వాత వందల సంఖ్యలో మావోయిస్టు నేతలు హతమయ్యారు. అనేక మంది అగ్ర నేతలు, తమ అనుచరులు, ఆయుధాలతో సహా లొంగిపోయారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులకు లొంగుబాటు కోసం విధించిన గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. అంటే ఇంకా నాలుగు రోజులు మాత్రమే సమయం ఉంది.అయితే ఇప్పటి వరకూ లొంగిపోయిన అగ్రనేతలు చాలా వరకూ తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. వారికి పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం ముందు?కు వచ్చింది. అయితే మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత రామన్న అలియాస్ గణపతి అలియాస్ లక్ష్మణరావు ఈ నెల 31వ తేదీన లొంగిపోనున్నట్లు తెలిసింది. ఈ మేరకు తెలంగాణ పోలీసులకు ముందుగానే గణపతి ససమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఆయనపై కోట్ల రూపాయల రివార్డు ఉంది. పలు కీలక కేసుల్లో నిందితుడిగా ఉన్న గణపతి లొంగితే మావోయిస్టు పార్టీ దాదాపుగా తుడిచిపెట్టుకు పోయినట్లేనని పోలీసు వర్గాలు భావిస్తున్నాయి.కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న గడువు ఈ నెలాఖరుతో ముగియనుండటంతో గణపతి నేరుగా నేపాల్ నుంచి హైదరాబాద్ కు చేరుకుని తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఇప్పటికీ ఒడిశా, ఛత్తీస్ గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాల్లో ఆపరేషన్ నిర్వహిస్తుంది. సాయుధ బలగాలు జల్లెడ పడుతూనే ఉన్నాయి. ఈ నాలుగు రోజుల్లో ఎన్ కౌంటర్లతో పాటు లొంగుబాట్లు కూడా ఉంటాయని చెబుతున్నారు. మిసిర్ బిస్రా అలియాస్ భాస్కర్ ఝార్ఖండ్ లో ఉన్నారని గుర్తించిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వ వరా ల నుంచి అందుతున్న సమాచారమ మేరకు గణపతి లొంగిపోయేందుకు తన అంగీకారాన్ని తెలిపినట్లు చెబుతున్నారు.

# ట్రెండ్ ఏదైనా.. బ్రాండ్ మాత్రం నగేష్‌దే!

ప్రజాస్వామ్య స్ఫూర్తితో బార్ అసోసియేషన్ ఎన్నికలు ఇటీవల ప్రశాంత వాతావరణంలో ముగియడం శుభపరిణామంగా భావించవచ్చు. న్యాయవాదులు కేవలం ఓటర్లు మాత్రమే కాదు; వారు చట్ట పరిరక్షకులు, సమాజానికి మార్గదర్శకులుగా నిలిచే మేధావులు. అటువంటి వృత్తి నిపుణులు గణనీయమైన మద్దతుతో ఎండ్రాల నగేష్ పక్షాన నిలవడం ఆయన నాయకత్వంపై ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. డిజిటల్ వేదికల్లో కూడా ఆయన పేరు ప్రాచుర్యం పొందుతున్నట్లు కనిపించడం ఈ విజయానికి విస్తృత స్పందన లభించిందనే సంకేతంగా భావించవచ్చు. వరుసగా ఐదోసారి ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం కేవలం ఒక మైలురాయి మాత్రమే కాకుండా, న్యాయవాద సమాజంలో కొనసాగుతున్న విశ్వాసం, స్థిరత్వం, సంస్థాగత పరిపక్వతకు ప్రతిబింబంగా నిలుస్తోంది.

### రూల్ ఆఫ్ లా.. నాయకత్వ సమతుల్యత

భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తన పలు కీలక తీర్పుల్లో బార్ అసోసియేషన్ల ప్రాముఖ్యతను స్పష్టంగా ప్రస్తావించింది. ముఖ్యంగా ఎక్స్–కెప్టెన్ హరీష్ ఉప్పల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2002) కేసులో న్యాయవ్యవస్థ సజావుగా నడవాలంటే బెంచ్––బార్ మధ్య సమన్వయం అవసరమని పేర్కొంది. 'రూల్ ఆఫ్ లా' పరిరక్షణలో నగేష్ గత పర్యాయాల్లో చూపిన అంకితభావం ఆయనకు మద్దతు పెరగడానికి కారణమైందని భావించవచ్చు. న్యాయవాదుల సంక్షేమం కోసం ఆయన అనుసరించిన పారదర్శక విధానాలు, సమన్వయ దృక్పథం కారణంగా ఆయన నాయకత్వ శైలిని సభ్యులు సానుకూలంగా అభివర్ణిస్తున్నట్లు



కనిపిస్తోంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానమే అన్న సూత్రం ప్రాథమికంగా నిలుస్తుంది. ట్రెండ్ ఏదైనా నగేష్ పేరు చర్చలో నిలుస్తుండడం ఆయనకు లభిస్తున్న గుర్తింపును సూచిస్తోంది.

### సంక్షేమమే లక్ష్యం.. విశ్వాసానికి మూలం

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) ప్రకారం ప్రతి పౌరుడికి వృత్తి స్వేచ్ఛ కల్పించబడింది. స్వేచ్ఛను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి న్యాయవాదులకు బలమైన సంఘాల మద్దతు అవసరం. న్యాయవాదుల సంక్షేమం కేవలం వాగ్దానం మాత్రమే కాకుండా, న్యాయ వ్యవస్థ స్థిరత్వానికి పునాది అనే భావన నగేష్ కార్యాచరణలో ప్రతిఫలించినట్లు కనిపిస్తోంది. యువ న్యాయవాదులకు లైబ్రరీ సదుపాయాలు, ఇన్సూరెన్స్ పథకాలు, వృత్తి అభివృద్ధి అవకాశాలు కల్పించడం ద్వారా అసోసియేషన్ తన బాధ్యతను నిర్వర్తిస్తున్నట్లు భావించవచ్చు. గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న సంక్షేమ చర్యలు సభ్యుల్లో విశ్వాసాన్ని బలపరిచినట్లు తెలుస్తోంది. ఈ విజయం ఆయనపై ఉన్న బాధ్యతను మరింత పెంచడమే కాకుండా, రాజ్యాంగ సూత్రాలను పాటిస్తూ సాగే నాయకత్వం ఇతర అసోసియేషన్లకు మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉంది.

### అరుదైన రికార్డు.. గ్రామీణ ప్రతిభ

ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అంచెలంచెలుగా ఎదుగుతూ వరుసగా ఐదుసార్లు ఒక ప్రతిష్టాత్మక బార్ అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా ఎన్నిక కావడం విశేషంగా చెప్పుకోవచ్చు. విజయ వార్త కేవలం జిల్లా స్థాయికే పరిమితం కాకుండా, విస్తృతంగా చర్చనీయాంశంగా మారినట్లు కనిపిస్తోంది. న్యాయవాదులు ఒకే వ్యక్తిపై పునరావృతంగా విశ్వాసం ఉంచడం ఆయన సేవా దృక్పథానికి లభించిన గుర్తింపుగా భావించవచ్చు. రికార్డులు సృష్టించడం ఎంత కష్టమో, వాటిని నిలబెట్టుకోవడం అంతకంటే కష్టం. ఈ నేపథ్యంలో 'ఫైవ్ టైమ్' విజయం ప్రత్యేక మైలురాయిగా నిలుస్తోంది. మరోవైపు తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షుడిగా బోథ్ మండలం కౌఠ గ్రామానికి చెందిన సింగడి సురేందర్ రెడ్డి ఎన్నిక కావడం ఆదిలాబాద్ జిల్లాకు మరొక గౌరవంగా నిలిచింది.

ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9640466464

# ప్రాజెక్ట్‌లకు పైసతేవి?

**బడ్జెట్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నీటిపారుదల ప్రాజెక్ట్‌లపై కాంగ్రెస్ సర్కారు చిన్నచూపు**
**'ప్రాణహిత'పై నీలినీడలు**
**చనాక–కొరాటకు మరోసారి నిరాశే..**
**సర్కారు తీరుపై రైతుల మండిపాటు**

**మంచిర్యాల :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్ట్‌లపై కాంగ్రెస్ సర్కారు చిన్నచూపు చూసింది. బడ్జెట్‌లో అరకొర నిధులు కేటాయించగా, ఆయా వర్గాల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా నీటిపారుదల శాఖకు రూ.22,615 కోట్లు ప్రతిపాదించగా, జిల్లాకు మాత్రం అత్యల్పంగా నిధులు కేటాయించడం ఏమిటన్న ప్రశ్న తలెత్తుతున్నది. ప్రాణహిత కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను పున:రుద్ధరిస్తామని హడావుడి చేసిన సర్కారు, ఈ బడ్జెట్‌లో ఆ ప్రాజెక్ట్‌కు కేవలం రూ.52.62 కోట్లే ఇచ్చింది. రూ.1068.93 కోట్ల అంచనాలతో ప్రాజెక్ట్ నిర్మిస్తామని చెప్పి, సర్వేలు సైతం చేయించింది. తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్ల దాకా నీటి తరలింపుపై ఇటీవలే ఓ కన్సల్టెన్సీ సర్వేను పూర్తి చేసి అలైన్‌మెంట్ రిపోర్ట్‌ను ప్రభుత్వానికి అందజేసింది. దీంతో ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించి పనులు మొదలుపెట్టనున్నారని ప్రచారం జరిగింది. కానీ, నిధులు కేటాయించకపోవడంతో ప్రాణహిత ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ యూటర్న్ తీసుకుందన్న చర్చ జోరందుకున్నది. తుమ్మిడిహెట్టి సమీపంలో ప్రాణహితపై తగినంత నీటి లభ్యత లేకపోవడంతో పాటు మహారాష్ట్రలో వేలాది ఎకరాలు ముంపునకు గురవుతున్నందున ప్రాణహితను కట్టడం సాధ్యం కాదని.. గతంలోనే బీఆర్ఎస్ తేల్చి చెప్పింది. తాజాగా.. కాంగ్రెస్ సర్కారు చేయించిన సర్వేలోనూ ఇదే విషయం తేలిందని వార్తలొచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ బడ్జెట్‌లో సర్కారు నిధులు కేటాయించకపోవడంతో ప్రాణహిత ప్రాజెక్ట్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి. ప్రాజెక్ట్ నిర్మాణం ఉన్నట్టా.. లేనట్టా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ప్రాణహిత ప్రాజెక్ట్‌ను కలుపుకొని మంచిర్యాల సీఈ పరిధిలో ఏడు




ప్రాజెక్ట్‌లు ఉండగా, ప్రాణహితకు నిధుల కేటాయింపులు జరగలేదు. మంచిర్యాల రాళ్లవాగులో కరకట్ట నిర్మాణానికి, గొల్లవాగు ప్రాజెక్ట్, నీల్వాయి ప్రాజెక్ట్, వట్టివాగు, కుమ్రం భీం, పీపీరావు, జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టులకు రూ.1471 కోట్ల నిధులు అవసరం అవుతాయని అధికారులు ప్రతిపాదనలు పంపితే.. కేవలం రూ.207 కోట్లే కేటాయించారు.

### చనాక–కొరాటకు మరోసారి నిరాశే..

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తొలి ప్రాజెక్ట్‌గా చనాక–కొరాట ప్రాజెక్ట్‌ను 2015లో రూ.368 కోట్ల వ్యయంతో కేసీఆర్ సర్కారు మొదలుపెట్టింది. భీంపూర్, జైనథ్, ఆదిలాబాద్, బేల మండలాల్లో 51 వేల ఎకరాలకు సాగు నీరు అందించడమే లక్ష్యంగా.. పనులు మొదలుపెట్టింది. అనేక అడ్డంకులు, ఒడిదొడుకులను ఎదుర్కొని అంచనా వ్యయం రూ.1220 కోట్లకు పెరిగినా.. ఒక్కో ఇబ్బందిని అధిగమిస్తూ బ్యారేజీ నిర్మాణాన్ని పూర్తి చేయించింది. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు బ్యారేజీకి అనుసంధానంగా కాలువల నిర్మాణం పూర్తి చేయకపోవడంతో నీళ్లు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది. భీంపూర్ మండలం పిప్పల్‌కోటీ సమీపంలో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కోసం వెయ్యి ఎకరాలు సేకరించాల్సి ఉండగా, కేవలం 200 ఎకరాలు సేకరించారు. 13 కిలోమీటర్ల పొడవుతో ఉన్న ఎడమ కాలువతో అనుసంధానం చేసే పిల్ల కాలువల కోసం వెయ్యి ఎకరాల భూ సేకరణ ఇప్పటికీ చేయలేదు. ఫలితంగా బ్యారేజీలో నీళ్లు ఉన్నా, సాగు నీరు పొలాలకు అందించే పరిస్థితి లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ పనులు చేయించాల్సిన సర్కారు గడిచిన రెండు,మూడేళ్లుగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. గతేడాది బడ్జెట్‌లో రూ.177.05 కోట్లు కేటాయించి, చివరకు రూ.34 కోట్లు విడుదల చేసింది. ఈ సారి బడ్జెట్‌లోనూ.రూ.177.54 కోట్లు కేటాయించింది. వందల కోట్లు కేటాయించినట్లు చెప్పడం, కేటాయించిన నిధులను విడుదల చేయకపోవడంపై స్థానిక రైతులు మండిపడుతున్నారు. ఈ సారైనా ఈ ప్రాజెక్ట్ పనులకు మోక్షం దక్కుతుందనుకుంటే అతీగతీ లేకుండా పోయిందంటూ వాపోతున్నారు. ఆదిలాబాద్ సీఈ పరిధిలో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో ఏడు ప్రాజెక్ట్‌లు ఉండగా, వీటిలో కీలకమైన చనాక–కొరాటకు ఆశించిన స్థాయిలో బడ్జెట్ కేటాయింపులు జరగలేదు. తాంసి మండలం మత్తడివాగు ప్రాజెక్ట్ పరిధిలో కాల్వల నిర్మాణం అవసరం లేకుండా తుంపర్ల సేద్యం చేసుకునేలా గత ప్రభుత్వం 90 శాతం పనులను పూర్తి చేయగా, మిగిలిన పనులకు రూ.4.62 కోట్లు కేటాయించారు.తెలంగాణ పర్యాటకం వీటితో పాటు త్రివేణి సంగమం, పులిమగుడు, కుప్టి ప్రాజెక్ట్‌లకు సంబంధించి భూ సేకరణ, ప్రాజెక్ట్ నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపిస్తే వాటిని అసలు సర్కారు పరిగణలోకే తీసుకోలేదు. కడెం ప్రాజెక్ట్‌కు రూ.3.78, సాత్నాలకు రూ.1, మత్తడివాగుకు రూ.4.62, గడ్డెన్నవాగుకు రూ.1.52, చిక్మన్ వాగుకు రూ.1.81 కోట్లు, త్రివేణి సంగమానికి రూ.1.78 కోట్లు అరకొరగా కేటాయించిన కాంగ్రెస్ సర్కారు ప్రాజెక్ట్‌కు మొండిచేయి చూపించింది. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తామని చెబుతున్న రేవంత్ ప్రభుత్వం, సాగునీరు అందించే నీటిపారుదల ప్రాజెక్ట్‌లను చిన్నచూపు చూస్తుందని రైతులు మండిపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు లక్షన్నర నుంచి రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం.. కర్షకులకు నష్టం

**బూర్గంపహాడ్ :** కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం కర్షకులకు తీరని కష్టాన్ని, పూడ్చలేని నష్టాన్ని తెచ్చిపెట్టింది. పొట్టదశకు వచ్చిన పంటలకు సకాలంలో నీటి తడి ఇవ్వకపోతే అవి ఎండిపోతాయని అన్నదాతలు విన్నవించినా సర్కారు పెడచెవిన పెట్టింది. ఫలితంగా పంటలన్నీ నిలువునా ఎండిపోయాయి. దీంతో తాము ఒక్కో ఎకరా నికి రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకూ నష్టపోయామంటూ అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. పైగా, తమ శ్రమ కూడా వృథా అయిందంటూ కంటతడి పెడుతున్నారు. బూర్గంపహాడ్ మండలం నకిరిపేట పరిధిలోని దోమలవాగు ఆయకట్టు కింద సుమారు 200 మంది రైతులు యాసంగి వరిని సాగుచేస్తున్నారు. అయితే, ఇటీవల పంట పొట్ట దశకు వచ్చినప్పటికీ దోమలవాగు ఆయకట్టుకు ప్రభుత్వం ఇంకా సాగునీటిని విడుదల చేయలేదు. దీంతో తమ పంటలు ఎండిపోతాయన్న భయాందోళనతో ఆయకట్టు రైతులందరూ వెళ్లి గత నెల 19న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును, ఇరిగేషన్ అధికారులను కలిశారు. సమస్యను వివరించారు. సీతారామ కాలువ ద్వారా దోమలవాగు చెరువుకు నీటి తడిని అందించాలని విన్నవించారు. అయితే, అప్పటికే దోమలవాగు చెరువుకు మరమ్మతులు చేయాల్సి ఉండగా.. ప్రభుత్వం, అధికార యంత్రాంగం అలసత్వం వహించడంతో ఆ ప్రక్రియ ముందుకు సాగలేదు. దీనిని



కారణంగా చూపి సదరు చెరువుకు సకాలంలో నీటిని విడుదల చేయలేదు. దీంతో ఈ చెరువు నీటి మీద నమ్మకంతో దాని ఆయకట్టు కింద యాసంగి పంటలు వేసిన రైతులకు తీరని నష్టం వాటిల్లింది. నెమ్మదిగా ఎమ్మెల్యే వచ్చి ఇరిగేషన్ అధికారులతో కలిసి ఇటీవల నీటిని విడుదల చేయడంతో అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. చివరికి అన్నదాతలకు అప్పులు మిగిలాయి. అయితే, కనీసం 15 రోజుల ముందుగానైనా నీటి తడిని అందించి ఉంటే తమ పంటలు తమకు దక్కేవని అన్నదాతలు అంటున్నారు. మండలంలోని దోమలవాగు చెరువు ఆయకట్టు పరిధిలో అంజనాపురం గ్రామానికి చెందిన తేజావత్ నరసింహారావు 5 ఎకరాలు, తేజావత్ లక్‌పతి రెండెకరాలు, బాదావత్ తారాసింగ్ ఎకరం, వర్సా పొట్టెమ్మ ఎకరం, వర్సా బాలయ్య ఎకరం, పోలవరానికి చెందిన బానోత్ వనిత ఎకరంన్నరతోపాటు మరికొందరు రైతులు ఈ యాసంగిలో వరి పంటలను సాగు చేస్తున్నారు. అయితే తేజావత్ నర్సింహారావు సాగు చేసిన ఐదెకరాల్లో మూడు ఎకరాల పంట పూర్తిగా ఎండిపోయింది. ఒక్కో ఎకరానికి రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోయామని, పంట పొట్ట దశలో ఉన్నప్పుడే నీటి తడి అందించి ఉంటే బాగుండేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో సాగునీరు అందని కారణంగా ఇంకా చాలామంది రైతులు తమ పంటలను నష్టపోయారని అంటున్నారు. బోర్లు ఉన్న రైతుల పంటలు మాత్రమే కాస్త చేతికొచ్చాయని చెబుతున్నారు. అయితే, రైతులు విన్నవించినప్పటికీ సాగునీటిని సకాలంలో ఎందుకు విడుదల చేయలేదన్న అంశంపై వివరణ కోరేందుకు సీతారామ ప్రాజెక్టు, ఇరిగేషన్ అధికారులను ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించగా.. వారు అందుబాటులోకి రాలేదు.

## కోటగిరిలో విరాట్ హిందూ సమ్మేళనం

**వాస్తవ నేస్తం,కోటగిరి:–** కోటగిరి మండల కేంద్రంలో నేడు నిర్వహించనున్న "విరాట్ హిందూ సమ్మేళనం" కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆత్మీయ హైందవ సోదర సోదరీమణులందరినీ ఏకం చేసే లక్ష్యంతో, హిందూ ఐక్యతను చాటిచెప్పేందుకు ఈ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. సాయంత్రం అయ్యప్ప స్వామి మందిర ప్రాంగణంలో ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ సమ్మేళనంలో భాగంగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలయోగి విఠల్ కృష్ణ మహారాజ్, ప్రధాన వక్తగా ఆర్ఎస్ఎస్ తెలంగాణ సహ ప్రాంత ప్రచారక్ కల్లూరి ప్రభు కుమార్ హాజరై ప్రసంగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే ప్రాంత మాతృశక్తి సహ సంయోజక శ్రీవాణి కూడా పాల్గొని మార్గదర్శనం చేయనున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి యువకులు, హిందూ బంధువులు మరియు ప్రజలు ఈ సమ్మేళనానికి భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నిర్వకులు తెలియజేశారు.

## పంజా విసిరిన వీధి కుక్కలు..
## భయం గుప్పిట్లో కల్లూరు గ్రామం

**వాస్తవ నేస్తం,పోతంగల్:** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం కల్లూరు గ్రామంలో ఈరోజు తెల్లవారుజామున పిచ్చి కుక్కలు స్వైరవిహారం చేశాయి. ఒక్కసారిగా విరుచుకుపడిన కుక్కల దాడిలో ఇద్దరు మహిళలతో పాటు ఒక బాబు, ఆర్ వ్యక్తికి మరియు మరికొన్ని పశువులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనతో గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. గ్రామంలో కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోయిందని, బయటకు రావాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి, కుక్కల నుండి తమకు రక్షణ కల్పించాలని కల్లూరు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## భక్తి మార్గంలో నడవడం ద్వారానే జీవన సార్థకత
**గుడిమెట్ల మహారాజ్ హితబోధ**



**వాస్తవ నేస్తం,కోటగిరి :** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని కల్లూరు గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న అఖండ హరినామ సప్తహ మహోత్సవాలు భక్తుల కోలాహలం మధ్య కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు నిర్వహించిన ప్రవచన కార్యక్రమంలో సద్గురు మహాదేవ్ మహారాజ్ (గుడిమెట్ల మహారాజ్) భక్తులకు జ్ఞానబోధ చేశారు. సద్గురువులు తమ అమృత వాక్కులతో సనాతన ధర్మం యొక్క విశిష్టతను, మానవ జన్మ సార్థకతను వివరించారు.ప్రతి మానవుడు భక్తి మార్గంలో నడిచినప్పుడే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తాయని మహారాజ్ పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు మన అస్తిత్వానికి మూలస్తంభాలని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన ఉద్ఘాటించారు. మారుతున్న జీవనశైలిలో మన మూలాలను విస్మరించకూడదని, పెద్దలను గౌరవిస్తూ ధ...

## వివాహేతర సంబంధం ప్రాణం తీసింది..
## హత్య కేసులో తండ్రీకొడుకుల అరెస్ట్

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** పట్టణంలో సంచలనం సృష్టించిన మహమ్మద్ అర్బజ్ (25) హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, ఇద్దరు కుమారులను ఆదివారం వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన గొడ్డలి, కర్ర మరియు మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. శాంతినగర్ కాలనీకి చెందిన పవార్ రాకేష్ అలియాస్ లఖన్ భార్యతో, అదే ప్రాంతానికి చెందిన మహమ్మద్ అర్బజ్ వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడనే అనుమానంతో ఈ హత్య జరిగినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ క్రమంలోనే పక్కా పథకం వేసిన నిందితులు.. శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో అర్బజ్‌పై దాడికి తెగబడ్డారు. ముగ్గురు నిందితులు కలిసి బాధితుడి తలపై కర్రతో బలంగా కొట్టడంతో పాటు గొడ్డలితో దాడి చేయడంతో అర్బజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి ఆరిఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులు పవార్ రాకేష్ లఖన్, రవి పవార్, గోపాల్ పవార్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు దర్యాప్తు వివరాలను ప్రత్యేక దర్యాప్తు అధికారి రాహుల్ కాంత్ వెల్లడించారు. నేరం చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. పథకం ప్రకారమే ఈ హత్యకు పాల్పడినట్లు ఆధారాలు లభించాయి. నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నాం అని ఆయన పేర్కొన్నారు.




## తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి:
## గుంజాల భాస్కర్ రెడ్డి

**వాస్తవ నేస్తం,అదిలాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు గుంజాల భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోనాల మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో 2001 నుండి 2014 వరకు చురుకుగా పాల్గొని, రాష్ట్ర సాధన కోసం అనేక కష్టాలు పడినట్లు ఆయన తెలిపారు. ఆ సమయంలో అనేక కేసులు ఎదుర్కొని, సంవత్సరాల పాటు కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా తీవ్ర నష్టపోయామని పేర్కొన్నారు. అయినప్పటికీ ఇప్పటికీ ప్రభుత్వం తమ సమస్యలపై దృష్టి సారించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని, ఉద్యమకారులకు నెలకు రూ.25,000 పెన్షన్‌తో పాటు ఇంటి స్థలం కేటాయించి గౌరవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సోనాల మండల నూతన అధ్యక్షుడు రామాయి, ప్రధాన కార్యదర్శి సదానందం, ఉపాధ్యక్షులు లోలపు పోశెట్టి, షేక్ మహమ్మద్, చిలుకూరి నరేందర్, భీంరావు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com